ఆరుగురు ఇన్‌స్పెక్టర్ల బదిలీ

సిటీబ్యూరో, మార్చ్6(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆరుగురు ఎస్‌హెచ్‌ఓలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా నలుగురు మహిళా ఇన్‌స్పెక్టర్లను స్టేషన్‌హౌస్ ఆఫీసర్లుగా బదిలీ చేసి వారికి ఉత్తర్వులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తల్లోజు జ్యోత్సను కాచిగూడకు, కాగిత చంద్రకుమార్‌ను మెయిన్ పీసీఆర్‌కు, దోమల దిబోరను సెంట్రల్ జోన్ మహిళా పోలీస్ స్టేషన్‌కు, బూర చిట్టిని సెక్రటేరియట్ పోలీస్ స్టేషన్‌కు, ముత్తినేని సత్యనారాయణను నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు, వెంటలక్ష్మిని నాంపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు గురువారం బదిలీ చేశారు.పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళా అధికారులు కూడా స్టేషన్‌హౌస్ ఆఫీసర్లుగా రాణించాలని కావాలని కోరారు.

5కె రన్ సందర్భంగా రేపు ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, మార్చ్ 6(నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 8న హైదరాబాద్ కమిషరేట్ ఉమెన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో పీపుల్ ప్లాజాలో 5కె రన్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఆరుగంటల నుంచి తొమ్మిది గంటల వరకు బుద్ధభవన్, నల్లగుట్ట క్రాస్‌రోడ్, నెక్లస్ రోటరీ, సెక్రటరియేట్ జంక్షన్ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సిటీ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధభవన్, నల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద ట్యాంక్‌బండ్, మినిస్టర్ రోడ్ నుంచి వచ్చే వాహనాలను రాణిగంజ్ కర్బాల వైపు , నెక్లస్ రోటరీ, వద్ద పంజాగుట్ట, రాజ్‌భవన్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను ఐమాక్స్, మింట్‌లేన్ రోడ్ వైపు, వివి విగ్రహం వద్ద పంజాగుట్ట, రాజ్‌భవన్ నుంచి వచ్చే వాహనాలను షాదాన్, నిరంకారి వైపు మళ్లిస్తామని ఆయన పేర్కొన్నారు. తెలుగుతల్లి సెక్రటరియేట్ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహం, ఇక్బాల్ మినార్ నుంచి వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్, అప్పర్ ట్యాంక్‌బండ్‌రోడ్‌వైపు, సచివాలయం ఈశాన్యగేట్ వద్ద మింట్ లేన్ వైపు డైవర్షన్ ఉంటుందని జోయస్ డేవిల్ తెలిపారు.

ఎక్సైజ్ మహిళ ట్రెయినీ కానిస్టేబుళ్లకు శిక్షణ

సిటీ బ్యూరో, మార్చి 06, (నమస్తే తెలంగాణ): మహిళలు ఉద్యోగాలు చేస్తున్న తరుణంలో ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని టీఐసీసీసీ డెరైక్టర్ పరిమళ అన నూతన్ సూచించారు. ఎక్సైజ్ ట్రెయినింగ్ అకాడమీలో కానిసేబుళ్లుగా శిక్షణ పొందుతున్న 129 మహిళా కానిస్టేబుళ్లు గురువారం తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌లో శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ..ఉద్యోగంలోని ఆలసట ఇంటి వారిపై, ఇంట్లోని వ్యక్తిగత విమర్శలు ఉద్యోగంలో ప్రదర్శించకూడదన్నారు. సీనియర్ ఉద్యోగలకు గౌరవమిస్తూ, భవిష్యత్తులో వచ్చే జూనియర్ల ముందు హుందాగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ కమాండెంట్ కంట్రోల్ రూమ్‌లో ట్రాఫిక్ నియంత్రణ, షీ టీమ్స్ పనితీరు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, నేరాల పరిశోధనలపై శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ టెక్నికల్ కె. పుష్ప, టెక్నికల్ అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి డీఎస్పీ ఐటీ అండ్ సి సత్యనారాయణ తోపాటు ఎక్సైజ్ అకాడమీ జాయింట్ డెరైక్టర్ శశిధర్‌రెడ్డి, వి.రాము పాల్గొన్నారు.

అన్వేషణ కొనసా..గుతూనే ఉంది

నిందితులను పట్టుకునే దెప్పుడు ? .. నెలల తరబడి కొనసాగుతున్న గాలింపు .. ఇంకా చిక్కని ఆచూకీ

సరిగ్గా యాభైరోజుల క్రితం... బీదర్‌లో ఏటీఎం నుంచి చోరీ చేసి అష్టల్‌గంజ్‌కు వచ్చి జనవరి 16న నగరంలో కాల్పులు జరిపారు. ఈ కేసులో ఇద్దరు నేరస్తులు పోలీసుల కంటపడకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు నిందితులను పోలీసులు పట్టుకోలేదు. వారి కోసం పోలీసు బృందాలు వెతుకుతున్నా నిందితుల జాడ కనిపెట్టలేని పరిస్థితి. నగరం నుంచి ఎటు వెళ్లారో ఎక్కడికి చేరుకున్నారో పోలీసులు చెప్పలేకపోతున్నారు

గత ఏడాది దోమలగూడలో స్వర్ణలత అనే వృద్ధురాలిని హత్యచేసి ఇద్దరు దొంగలు కోటిరూపాయల సొత్తుతో ఉడాయించారు. ఈకేసులో మనోజ్, రాహుల్, మహేశ్ అనే నిందితులు అప్పటి నుంచి పరారీలో ఉండగా ఇటీవల నారాయణగూడలో జరిగిన ఓ చోరీ కేసులో మనోజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ కూడా మనోజ్ పనిమనిషిగా చేరి కొంతకాలంగా పనిచేసినప్పటికీ పోలీసులు పసిగట్టలేకపోవడం గమనార్హం. ప్రస్తుతం రాహుల్, మహేశ్‌ల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఇదే ఏడాది జనవరిలో బంజారా హిల్స్, బైరతాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఓ వ్యక్తికి చెందిన కారు ఎత్తుకెళ్లి చైన్‌స్నాచింగ్ చేసిన ఘటనలో ఇప్పటివరకు నిందితుడు దొరకలేదు.బంజారా హిల్స్ రోడ్‌నెంబర్ 12లో కారు ఎత్తుకెళ్లి ఆనంద్‌నగర్ సమీపంలో ఓ మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఆరు పోలీస్ బృందాలు నిందితుడి కోసం గాలించినా ఇప్పటివరకు పట్టుకోలేదు.

గత డిసెంబర్‌లో బంజారా హిల్స్ పరిధిలో ఒక విశ్రాంత అధికారి పేరు మీద ఉన్న స్థలాన్ని కొట్టేయడానికి కొందరు ప్రయత్నించారు. ఆయన బతికుండగానే డెత్ సర్టిఫికెట్లు, నకిలీ వారసత్వ సర్టిఫికెట్లు సృష్టించారు. ఇందుకు సంబంధించి ఫిలింనగర్ పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఇప్పటివరకు వారు పోలీసులకు చిక్కలేదు.

గతసంవత్సరం అక్టోబర్‌లో అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధి డిడి కాలనీలో లింగారెడ్డి, ఉర్మిళాదేవి అనే వృద్ధ దంపతులను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్యచేశారు. తలపై బాది, గొంతుకోసినట్లుగా పోలీసులు గుర్తించారు. అయితే నిందితులెవరు.. ఎందుకు వీరిని హత్య చేశారనే ది ఇప్పటివరకు పోలీసులు తేల్చలేకపోయారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించినా నిందితులు మాత్రం ఇప్పటివరకు ఎవరనే ది గుర్తించకపోవడం, ఈ కేసు మిస్టరీగానే మిగిలిపోయింది.

సిటీబ్యూరో, మార్చి 6(నమస్తే తెలంగాణ):

...ఇవన్నీ హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన ఘటనలు.. నిందితుల కోసం పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండాపోతున్నది. ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే. ఇలాంటి ఉదంతాలు చాలా వరకు జరుగుతున్నా నిందితులు మాత్రం చిక్కడం లేదు. నేరం జరిగిన వెంటనే నిందితులను పట్టుకోవడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు చాలా కేసుల్లో విఫలమవుతున్నాయి. దోపిడీలు, దొంగతనాలు, హత్యలు.. నేరం ఎటువంటిదైనా కొన్ని కేసుల్లో నేరగాళ్ల జాడ నెలలు గడిచినా దొరకడం లేదు. ప్రధానంగా నగరంలో సంచలనం సృష్టించిన ముఖ్యమైన కేసుల్లోనూ ఈ పరిస్థితే కనిపిస్తున్నది. నెలల తరబడి నిందితుల కోసం అన్వేషణ కొనసాగిస్తున్న పోలీసు బృందాలకు చివరకు కేసు పక్కన పెట్టాల్సిన పరిస్థితి వస్తున్నది. ఒక్కో కేసులో ఒక్కో రీతిలో నిందితులు పోలీసులకు సవాల్ విసురుతూ దేశం దాటి పోతున్నారు. నేపాల్, బంగ్లాదేశ్ తదితర ప్రాంతాలకు పారిపోతున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. తమను దేశం దాటించడానికి అక్కడ ఉన్న దళారులతో కూడా ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారనే సమాచారం నగర పోలీసులకు ఉంది. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌లలో 20శాతం కేసులు పెండింగ్‌లో ఉన్నట్లుగా అంచనా.

దర్యాప్తులో నిస్తేజం..!

నిందితులను వెతికే క్రమంలో ఆర్థిక వనరుల విషయంలోనూ కొంత సమస్య తలెత్తుతున్నదని, దీనికి సంబంధించి కొన్ని చోట్ల తామే సొంతంగానే ఖర్చు చేస్తున్నామని ఒక పోలీస్ అధికారి వాపోయారు. నేరస్తులను కనిపెట్టడంలో తెలంగాణ పోలీసులకు దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఏ రాష్ట్రంలో లేని సీసీ కెమెరాలు, వాహనం ఎంత వేగంగా వెళ్తున్నా రిజిస్ట్రేషన్ నంబర్ గుర్తించే సాంకేతికత హైదరాబాద్ పోలీసుల సొంతం. కేసుల దర్యాప్తుల్లో పోలీసులు తీసుకుంటున్న చర్యలు సోషల్ మీడియాలోవైరల్ అవుతున్నాయి. దీంతో మారుమూల ప్రాంతాలకు కూడా నేరగాళ్ల సమాచారం చేరుతోంది. అత్యాధునిక సాంకేతికత ఉన్నా.. నిందితులను కనిపెట్టడానికి పోలీసుల ప్రయత్నాలు ఫలించడం లేదు.

ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయాన్ని అంబర్‌పేటలో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎంపీ హన్మంత రావు, సీపీ సీవీ ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్, ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, సౌత్‌జోన్ డీసీపీ స్నేహ మెహ్రా, ఎస్‌బీ డీసీపీ చైతన్య కుమార్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవిఎస్ సుధీంద్ర తదితరులు పాల్గొన్నారు. - అంబర్‌పేట

'రాజేంద్రనగర్'లో గస్తీకి స్వస్తి..

జోన్‌లో పెద్దగా కనిపించని పోలీసు గస్తీ.. యథేచ్ఛగా రెచ్చిపోతున్న నేరస్తులు

సిటీబ్యూరో, మార్చి 6 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పోలీసు గస్తీకి సుస్తీ పట్టుకుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో నేరస్తులు రెచ్చిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దోపిడీ దొంగలు తమ పని తాము కానిస్తుండగా స్నాచర్లు, రౌడీలు, అల్లరి మూకలు ఇలా ఎవరి పని వారు సాఫీగా చేసుకుపోతున్నార ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 2, తెల్లవారుజామున మైలార్‌దేవ్‌పల్లి ఠాణా పరిధిలో ప్రధాన రహదారిపై ఉన్న ఎస్‌బిఐ ఏటీఎంను దోచుకునేందుకు దోపిడీ దొంగలు యత్నించిన విషయం తెలిసిందే. అయితే ఏటీఎంలో నుండి డబ్బులు రాకపోవడంతో ఆ యంత్రాన్ని తగులబెట్టారు. తెల్లవారుజామున 3-4గంట మధ్య జరిగిన ఈ ఘటనలో దుండగులు ఏటీఎం సెంటర్‌లో యధేచ్ఛగా దోపిడీ కోసం కనీసం అరగంటకు పైగా సమయం కేటాయించారంటే స్థానికంగా ఉన్న భద్రత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా దుండగులు ఏటీఎం యంత్రానికి పుప్పు పెట్టినా ఉదయం వరకు విషయం ఎవరికీ తెలియదు. రాత్రి లేదా తెల్లవారుజాము సమయంలో పోలీసు గస్తీ తిరిగి ఉంటే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

కనిపించని పాట్రోలింగ్:

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పోలీసు పాట్రోలింగ్ వాహనాలు గస్తీ తిరగడం పెద్దగా కనిపించడం లేదంటున్నారు స్థానిక ప్రజలు. సరైన గస్తీ లేకపోవడంతో జోన్ పరిధిలోని పలు ఠాణాల పరిధిలో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రజలు వాపోతున్నారు. 1068చ.కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న రాజేంద్రనగర్ జోన్ ఇటీవలే కొత్తగా ఏర్పాటైంది. గతంలో శంషాబాద్ జోన్ పరిధిలో ఉన్న ఈ ప్రాంతాన్ని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నేర నియంత్రణ, ప్రజలకు మరింత భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసు పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ జోన్‌ను ఏర్పాటు చేసింది. అంతే కాకుండా ఈ జోన్ పరిధిలోని కొత్తగా నార్సింగి ఏసిపి డివిజన్‌తో పాటు అత్తాపూర్, మొకిల్ల ఠాణాలను సైతం కొత్తగా ఏర్పాటు చేసింది. రాజేంద్రనగర్ జోన్‌లో చేవెళ్ల, నార్సింగి, రాజేంద్రనగర్ ఏసీపీ డివిజన్‌లు ఉండగా మొత్తం 9పోలీసు స్టేషన్‌లు ఉన్నాయి. 70నుంచి 80శాతం భూ తగాదాలకు సంబంధించిన కేసులు ఉండే ఈ జోన్ పరిధిలో హత్యలు, ప్రతికార దాడులు, ఆస్థి తగాదాలు, దోపిడీ దొంగతనాలు, దారిదోపిడీలు, డ్రగ్స్ తదితర కేసులు కూడా అధికంగానే ఉండడంతో గత ప్రభుత్వం ఈ జోన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టింది. నిరంతరం పోలీసు నిఘా ఉండేలా సీసీ కెమెరాలతో పాటు 24గంటల పాటు పోలీసు గస్తీ తిరిగేలా చర్యలు చేపట్టింది. ఎక్కడైన ఘటన జరిగిన 10నిమిషాల్లోనే సంఘటనా స్థలానికి చేరుకునేలా పోలీసింగ్‌ను ఏర్పాటు చేసింది. కాని గత కొంత కాలంగా ఈ జోన్ పరిధిలో పోలీసు గస్తీ పెద్దగా కనిపించడం లేదంటున్నారు జనాలు. కనీసం రాత్రి సమయంలోనైనా పోలీసు గస్తీ తిరిగితే ఈ దారిదోపిడీలు, దొంగతనాలే కాకుండా ఇతర అసాంఘీక కార్యకలాపాలు, రౌడీల దౌర్జన్యాలు వంటి వాటికి చెక్‌పడుతుందని ప్రజలు భావిస్తున్నారు.

జోన్ పరిధిలో 30వాహనాలతో గస్తీ

చింతమనేని శ్రీనివాస్, డీసీపీ, రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో మొత్తం 30పాట్రోలింగ్ వాహనాలు ఉన్నాయి. వీటితో పాటు 34బ్లూ కోట్స్ ద్విచక్రవాహనాలు అందుబాటులో ఉన్నాయి. బందోబస్తు, ఇతర అత్యవసర విధుల కారణంగా బ్యూకోట్స్ వాహనాలు గస్తీ తిరగలేకపోయినా 30పాట్రోలింగ్ జీపులు మాత్రం గస్తీ తిరుగుతాయి. పాట్రోలింగ్ విధులు నిర్వహించే వారికి బందోబస్తు విధులతో సంబంధం లేదు. పాట్రోలింగ్ వాహనాలు ప్రణాళిక ప్రకారం గస్తీ తిరగాల్సిందే. అవసరమైతే గస్తీని మరింత ముమ్మరం చేస్తాం. పాట్రోలింగ్ వాహనాలు ఎక్కడ ఉన్నాయి, ఎంతసేపు ఉన్నాయని అనే సమాచారాన్ని తెలుసుకునేందుగులు అతడిపై హెల్మెంట్లతో దాడిచేసి, అతడి ఒంటిపై ఉన్న నగలను దోచుకెళ్లారు.

రౌండ్స్ మరిచిన అధికారులు:

పోలీసు గస్తీలో భాగంగా గతంలో ఎస్‌హెచ్‌ఒ స్థాయి నుంచి ఏసీపీ స్థాయి, కొన్ని సందర్భాల్లో డీసీపీ స్థాయి అధికారులు సైతం సంబంధిత ప్రాంతాల్లో రౌండ్స్ తిరిగే వారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో సాధారణ గస్తీతో సంబంధం లేకుండా అధికారులు ప్రత్యేకంగా రౌండ్స్ తిరుగుతూ శాంతిభద్రతలను పర్యవేక్షించేవారు. ప్రస్తుతం ఈ జోన్ పరిధిలో ఆ పరిస్థితులు పెద్దగా కనిపించడం లేదు. చాలా మంది అధికారులు తమ కార్యాలయాలను వదిలి ఏరియాల్లోకి వెళ్లడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంత మంది అధికారులు భూ తగాదాలకే అధిక ప్రాధాన్యం ఇస్తూ కార్యాలయాలకే పరిమితమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల మీటింగ్‌లు, బందోబస్తు చర్యలు వంటి సందర్భాలు, ఏవైన తీవ్రమైన ఘటనలు జరిగినప్పుడు తప్ప బయటకు రావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రికవరీ ఓకే కాని....

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో జరుగుతున్న దోపిడీ, దొంగతనాల్లో పోలీసులు కేసులను చేధించడంతో పాటు చోరీకి గురైన సొత్తును రికవరీ చేయడంలో పోలీసులు సఫలీకృతమవుతున్నారు. అయితే పోలీసు గస్తీ, నిఘా పెంచడం వల్ల ఈ నేరాలు జరగకుండా అడ్డుకోవచ్చు. అంతే కాకుండా తరచూ జరుగుతున్న నేరాళతో పోలీసులు వాటిని చేధించేందుకే పరిమితం కావాల్సివస్తోంది. దీంతో ఇతర అంశాలపై పూర్తిస్థాయి దృష్టి పెట్టలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామంటూ.. 200 మందికి కుచ్చుటోపీ

- ఒక్కొక్కరి వద్ద నుంచి 20వేల వరకు వసూలు
- నిందితులను అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

చార్మినార్, మార్చ్ 6: డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తామంటూ మోసగిస్తున్న ఓ ముఠా ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే జ్యోతి(49), సునీల్ సింగ్(43), జి.రమేశ్(43), నితిన్ కుమార్(23) మండల కార్యాలయాల్లో కుల, ఆదాయ, నివాస ధ్రువ పత్రాలను ఇప్పించే ఏజెంట్లుగా పనిచేసేవారు. ఈ క్రమంలో అనేకమందితో ఏర్పడిన పరిచయాన్ని సొమ్ముగా మార్చే క్రమంలో నిందితులు డబుల్ బెడ్ రూం ఇప్పిస్తామంటూ 200 మంది వద్ద నుంచి ఒక్కొక్కరి వద్ద 20వేల వరకు వసూలు చేశారు. రెండేళ్ల నుంచి కొనసాగుతున్ననీ వ్యవహారంలో ..ఒత్తిడి తట్టుకోలేక కొంతమంది నకిలీ అలాట్‌మెంట్ ఆర్డర్లు కూడా ఇచ్చారు. ఆ తర్వాత ఎవరికీ అందుబాటులో లేకుండా తప్పించుకుతిరుగుతున్నారు. డబ్బులు వసూలు చేసి ఇన్నాళ్లైనా వారి నుంచి ఎలాంటి స్పందనా లేకపోవడంతో పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దక్షిణ మండల టాస్క్ ఫోర్స్ పోలీసులు ఛత్రినాక పోలీసులతో కలిసి నిందితుల ఇళ్లపై దాడులు కొనసాగించారు. ప్రధాన నిందితురాలు జ్యోతి తో పాటు మరో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి లక్ష రూపాయల నగదు తో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల ఆర్డీఓ కార్యాలయానికి చెందిన రబ్బర్ స్టాంపులు, లాప్ టాప్ కలర్ ప్రింటర్, వివిధ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ లో మంజూరు అయినట్లు చూపించే 200 నకిలీ అలాట్మెంట్ లెటర్లు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాసరావు తెలిపారు.ఈ సమావేశంలో సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాఘవేంద్ర, ఛత్రినాక పీఎస్ ఇన్‌స్పెక్టర్ కె.నాగేంద్రప్రసాద్ వర్మ, ఎస్ఐలు మల్లేశ్, కె.నర్సింహులు, జి.ఆంజనేయులు, ఎన్.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తాగి వచ్చి తల్లిని కొడుతున్నాడనే .. చంపేశాడు

- పోలీసుల అదుపులో బండ్లగూడ హత్య నిందితులు

చాంద్రాయణగుట్ట మార్చి 6 : బండ్లగూడలోని క్రిస్టల్ టౌన్ కాలనీ లేక్ వ్యూలో రెండ్రోజుల క్రితం జరిగిన హత్యకు కారణం.. తల్లిపై తండ్రి చేస్తున్న అరాచకమేనని తేలింది. ఈ ఘటనలో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. చాంద్రాయణ గుట్ట ఏసీపీ మనోజ్‌కుమార్, బండ్లగూడ ఇన్‌స్పెక్టర్ సత్తయ్యతో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2 లో నివసించే పశువుల డాక్టర్ మహమ్మద్ మసీయుద్దీన్ నూర్ (57) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవాడు. ఇతడికి మూడు వివాహాలు అయ్యాయి. కాగా బండ్లగూడలోని క్రిస్టల్ టౌన్ కాలనీ లేక్ వ్యూ ప్రాంతంలో తన మూడో భార్య షబానా(36) తో కలిసి ఉండేవాడు. ఇక్కడికి అప్పుడప్పుడు మసీయుద్దీన్ వచ్చి వెళ్తుండేవాడు. షబానా మొదటి భర్త కుమారుడు మహమ్మద్ సమీర్ (19) తల్లితో కలిసి ఉంటున్నాడు. కొన్ని రోజులుగా మసీయుద్దీన్ మద్యం తాగి వచ్చి షబానాను కొడుతున్నాడు. ఈ నెల 4న షబానాకు మసీయుద్దీన్‌కు గొడవ జరిగింది. గొడవ జరుగుతున్నప్పుడు అక్కడే ఉన్న సమీర్ కోపంతో తన పెంపుడు తండ్రి పై దాడి చేసి తీవ్రంగా కొట్టాడు. సమీర్ అతని స్నేహితుడు ఫరీదుద్దీన్, తల్లి షబానాలు కలిసి మసీయుద్దిన్ కాళ్ళు చేతులు కట్టేసి గొంతు కోసి హత్య చేశారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.. హత్యకు పాల్పడ్డ సమీర్, ఫరీదుద్దీన్, షబానాలను బండ్లగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

చెరువుల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులందించాలి

సిటీబ్యూరో, మార్చ్ 6(నమస్తే తెలంగాణ): కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద పలు సంస్థలు చెరువుల అభివృద్ధికి నిధులు అందించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ముఖ్యమైన చెరువుల పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఉన్నత వర్గాల వారు కూడా చేయూతనందించాలని చెప్పారు. గురువారం నానక్‌రామ్‌గూడలోని ఖాజాగూడ పెద్ద చెరువుతో పాటు నెక్నాంపూర్‌లోని ఇబ్రహీం బాగ్ చెరువును రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఖాజాగూడ చెరువు అభివృద్ధిలో తలెత్తిన ఇబ్బందులను అక్కడ పనులు చేపట్టిన ఎన్ఎస్ఎల్ ఇన్‌ఫ్రా, దివ్యశ్రీ ఇన్‌ఫ్రా ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. చెరువులోకి మురుగునీరు రాకుండా కాలువ డైరెక్షన్ పనులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులతో రంగనాథ్ మాట్లాడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టేర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరీ పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

PLOT FOR SALE

★ORR Exit No: 10, నాగోల్, పసుమాముల, తారామతిపేట్‌కు దగ్గరలో HMDA, RERA Approved Plots గజం: 12,900/- మాత్రమే. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9392164556. NT-330575

WANTED TEACHERS

★Req. Teachers Academics: Principals, V.P's, PGT, TGT, Primary & KG for all Subjects, Non-Academic Librarian, Music & Dance Master, H.R., Sports Coaches, Drivers & Transport Incharge. Walk in on 8th & 9th Mar. Sloka The School, Balapur X Road. Ph: 7071001222. NT-330708

CHANGE OF NAME

★I, KODAVAKANTI MANJULA, W/o. Kodavatikanti Srinivas Reddy, R/o. House No. 3-70, Gungal Village, Yacharam Mandal, KV Ranga Reddy-501 506, have Changed My Name to KODAVATIKANTI MANJULA. NT-41676

★I, KODAVAKANTI SRINIVAS REDDY, S/o. Kodavakanti Lakshma Reddy, R/o. House No. 3-70, Gungal Village, Yacharam Mandal, KV Rangareddy District-501 509, have Changed My Name to KODAVATIKANTI SRINIVAS REDDY. NT-41676

★I, BUSSU APOORVA REDDY, W/o. Bussu Ravi Kanth Reddy, R/o. H.No. 17-1-383/M/27/A, Manohar Nagar Colony, Saidabad, Hyderabad-500 059. My Marriage beforemy Name is K.APOORVA RED